http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

మంగళవారం 24 జూన్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828





# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

- ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్
- ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్
- మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు
- ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం



హైదరాబాద్

రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా? మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి. రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే




## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం.
- హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్టాక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు

## రైతు భరోసా
# విజయోత్సవ సభ

- రైతుభరోసా సంబరాలు చేపట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత



హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి
# తీసుకెళ్తే బాధ్యత నాయకులదే

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి
- "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి

## బీఆర్ఎస్ పథకాలను
# అటకెక్కించారు

- కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయి
- మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారు
- ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు
- ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్
- బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' - మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో..
# ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై
# తీర్పు రిజర్వ్

- గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదన్న కోర్టు
- కొంత సమయం కావాలని కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వం తమ ప్రక్రియ పూర్తి చేస్తే తాము ఎన్నికల నిర్వహణకు ముందుకెళతామని ఈసీ స్పష్టం
- ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎన్నికల కమిషన్ కోర్టుకు విన్నపం





హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూన్ 23, 2025న జరిగిన విచారణలో పిటిషనర్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించింది. దీనిలో భాగంగా ఎన్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు - మిగతా3లో

# ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

**ఢిల్లీ:** ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా మన వంటింట్లో గ్యాస్ బాంబ్ పేలి అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం ఉంది. వంట ?గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది. దేశీయ అవసరాలకు మన వద్ద 15–16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. దీంతో, గ్యాస్ టెన్షన్ మొదలైంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల కారణంగా ప్రపంచ దేశాలపై మరో భారం పడనుంది. వంట గ్యాస్ సిలిండర్ మరింత భారం కానుంది. హర్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ కష్టాలు రానున్నాయి. ప్రస్తుతానికి ఎల్‌పీజీ అవసరాల్లో భారత్‌కు అధిక శాతం పశ్చిమాసియా నుంచే దిగుమతి జరుగుతోంది. దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది. సౌదీ, యూఏఈ, ఖతార్ నుంచి భారత్‌కు 95 శాతం ఎల్‌పీజీ దిగుమతులు జరుగుతున్నాయి.





**మూడింట రెండు అటు నుంచే..**

దేశంలో వాడే ప్రతీ మూడు వంట గ్యాస్ సిలిండర్లలో రెండు పశ్చిమాసియా నుంచి దిగుమతి చేసుకున్నవే ఉన్నాయి. ఈ నేపథ్యంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌కు ప్రత్యామ్నాయాలు వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశీయ అవసరాలకు మన వద్ద 15–16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడితే గ్యాస్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలగనుంది. ఇదే సమయంలో మరో విధంగా గ్యాస్ సరఫరా చేసుకుంటే ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**ఎరువులపై ప్రభావం..**

మరోవైపు.. హర్మూజ్ జలసంధి ప్రభావం ఇటు వ్యవసాయ రంగంపై కూడా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎరువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌లో అధిక మొత్తంలో అమ్మోనియా దొరుకుతుంది. పలు దేశాలకు ఇరాన్ నుంచే అమ్మోనియా ఎగుమతులు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఇరాన్ నుంచి అమ్మోనియా ఆగిపోతే మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చమురు నిల్వలు ఓకే..**

ఇదిలా ఉండగా.. అమెరికా దాడికి నిరసనగా హర్మూజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే, తుది నిర్ణయానికి అత్యున్నత భద్రతా సంస్థ ఆమోదం అవసరం. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే ఈ ఇరుకైన మార్గం ద్వారా ప్రపంచంలో పెద్ద చమురు వ్యాపారం జరుగుతుంది. అలాంటి దీన్ని మూసివేస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరగనున్నాయి. అయితే, భారత్‌లో కొన్ని వారాల పాటు ఇంధన అవసరాలు తీర్చేందుకు తగినంత చమురు అందుబాటులో ఉన్నది. భారత్ అనేక మార్గాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు.

**రష్యా నుంచి..**

భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు కాగా.. గ్యాస్ దిగుమతిలో నాలుగో స్థానంలో ఉన్నది. ప్రభుత్వం రెండు వారాలుగా పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని.. ప్రధాని మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా సరఫరాను వైవిధ్యంలో తీసుకువచ్చామని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఇప్పుడు హర్మూజ్ జలసంధి నుంచి ఎక్కువగా తీసుకురావడం లేదని పేర్కొన్నారు. భారత్ మొత్తం రోజుకు 55లక్షల బ్యారెల్స్ చమురు దిగుమతిలో దాదాపు 20 లక్షల బ్యారెల్స్ మాత్రమే ఈ జలసంధి ద్వారా వస్తున్నది. అయితే, గతకొన్ని సంవత్సరాలుగా రష్యా, అమెరికా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి చమురు సరఫరాను పెంచింది. రష్యా నుంచి వచ్చే చమురు హర్మూజ్ మార్గం ద్వారా రాదు. ఇది సూయజ్ కాలువ.. కేప్ ఆఫ్ గుడ్ హోప్.. పసిఫిక్ మహాసముద్రం ద్వారా వస్తుంది. యూఎస్, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుంచి సరఫరా ఖరీదైనప్పటికీ ఆచరణీయమైన ఎంపికగా మారాయని.. ఇంధన సరఫరా స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు

# ‘రహస్య’ చేతుల్లో.. ఖమేనీ భద్రత!

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ ‘రైజింగ్ లయన్’ పేరిట ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను మరింత తీవ్రతరం చేసింది. మరోవైపు.. అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా సైతం విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే సురక్షిత బంకర్‌లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ సీనియర్ అధికారులకూ ఆ విభాగం గురించి తెలియదట. ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీం లీడర్ భద్రత కోసం ఎవరికీ తెలియని అత్యంత రహస్య యూనిట్‌ను రంగంలోకి దించినట్లు సమాచారం. ముందుగానే తనిఖీ చేసిన సిబ్బంది ఆయనకు రక్షణగా ఉన్నట్లు టెహ్రాన్ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ వార్తాసంస్థ తెలిపింది. “ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ రహస్య యూనిట్ 24 గంటలూ విధుల్లో ఉంది” అని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు పేర్కొంది.



**ఖమేనీకి అగ్నిపరీక్ష**

సాధారణ పరిస్థితుల్లో ఖమేనీ.. సెంట్రల్ టెహ్రాన్‌లోని ‘బీత్ రహ్బరి’గా పిలిచే అత్యంత సురక్షితమైన నివాసంలో ఉంటారు. అక్కడి నుంచే విధులు నిర్వహిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో తప్ప.. చాలా అరుదుగా బయటకు వస్తారు. ఇటీవల ఇజ్రాయెల్ ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. అదేవిధంగా ఆయా దాడుల్లో అనేక మంది సీనియర్ సైనికాధికారులు, అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టింది. ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందని నెతన్యాహు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ పరిణామాలతో ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఐఆర్‌జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ప్రకటించినట్లు పేర్కొంది.

## త్వరలో సైన్యానికి సరికొత్త గన్స్ డీఆర్డీవోకు భారీ ఆర్డర్ ఇచ్చిన సైన్యం..!



భారత సైనికులకు త్వరలో అత్యాధునిక గన్‌లు అందనున్నాయి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న స్టెర్లింగ్ కార్బైన్‌ల స్థానంలో ఈ కొత్త గన్‌లను సైన్యం ఇవ్వనున్నది. క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్‌లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. కొత్త అత్యాధునిక గన్‌ల తయారీ కోసం సైన్యం డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్‌లకు ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీ రూ.2వేలకోట్ల విలువైన ఒప్పందానికి సంబంధించి డీఆర్డీవో, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ ఎల్–1 బిడ్డర్స్‌గా ఎంపికయ్యాయి. 5.56ఐ45 %ఎఎ జాుదీ% కార్బైన్‌ను డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ భారత్ ఫోర్జ్ లిమిటెడ్ రూపొందించాయి. ఈ కార్బైన్‌ను భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు చెందిన పుణే యూనిట్లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నది. భారత సైన్యం ప్రస్తుతం 1940లో రూపొందించిన సబ్–మెషిన్ గన్ అయిన స్టెర్లింగ్ కార్బైన్‌ను ఉపయోగిస్తోంది. సైన్యం చాలా కాలంగా స్టెర్లింగ్ కార్బైన్‌ను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులకు స్టెర్లింగ్ కార్బైన్ సరిపోతదని సైన్యం భావించింది. ఈ క్రమంలోనే చాలారోజుల నుంచి క్లోజ్ క్వార్టర్ బ్యాటిల్ కార్బైన్స్ కోసం ప్రయత్నిస్తున్నది. పూణేలోని డీఆర్డీవో ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కొత్త కార్బైన్‌ను రూపొందించాలని నిర్ణయించుకుంది. 5.56ఐ45 %ఎఎ జాుదీ% కార్బైన్ చిన్న, తేలికపాటి కార్బైన్ కావడంతో ఎన్‌కౌంటర్లలో ఖచ్చితమైన ప్రతిస్పందన ఇవ్వనుండగా.. ఇందులో అనేక ఆధునిక ఫీచర్స్ ఉన్నాయి. ఆప్టిక్స్, లేజర్ డిజిగ్నేటర్స్ తదితర యాక్సెసరీస్ డిజైన్‌ల ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి. ఈ డీల్‌లో దాదాపు 4లక్షలకుపైగా గన్స్ తయారు చేసి సైన్యానికి అందించనున్నట్లు తెలుస్తున్నది.

## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ‘ఆపరేషన్ సిందూర్’ సక్సెస్

**ఢిల్లీ:** ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023– జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్‌తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్‌ను రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్- 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా ‘పహల్గామ్’ ముష్కరులు యాక్టివ్?



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై దర్యా ప్తు సంస్థలు తమ విచారణను కొనసా గిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ముష్క రులకు సంబంధించిన పలు విషయా లు వెలుగు చూస్తున్నాయి. జమ్మూ ప్రాంతంలో రెండేళ్లుగా యాక్టివ్‌గా ఉన్న ఈ ముష్కరులు.. భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలున్నాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి. ఈ ఉగ్రవాదులు పూంచ్‌లోని డెహ్రా కి గలి (డీకేజీ) ద్వారా భారత్‌లోనికి చొరబడి 2022 చివర లేదా 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడయ్యింది. జమ్ము ప్రాంతంలో ఒక సంవత్సరానికి పైగా చురుకుగా ఉన్న ఈ బృందం 2024 ద్వితీయార్థంలో భారత భద్రతా దళాలపై దాడులకు తెగబడిందని తెలుస్తోంది. ఈ ముష్కరుల బృందం తొలిసారిగా 2023 డిసెంబర్ 21న పూంచ్‌లోని సురాన్‌కోట్‌లోని బుఫ్లియాజ్ ప్రాంతంలో జరిగిన దాడిలో పాల్గొంది. నాటి దాడిలో నలుగురు భారత ఆర్మీ సైనికులు మరణించారు. 2024 మేలో బక్రాబల్ మొహల్లా వద్ద భారత వైమానిక దళ కాన్వాయ్‌పై జరిగిన మెరుపుదాడిలోనూ వీరి ప్రమేయం ఉందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. పూంచ్‌లోని దట్టమైన అడవులు, పర్వత ప్రాంతాలలో నెలల తరబడి కార్యకలాపాలు సాగించిన ఈ బృందం 2024లో కశ్మీర్‌కు తన స్థావరాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ముందు వీరు సమావేశమయ్యారని దర్యాప్తులో వెల్లడయ్యింది.

## 350కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా..

**కీవ్:** కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో..కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని..వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇదే విధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలనే తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వారం హేగ్‌లో జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు తాను లండన్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశం అవ్వనున్నట్లు తెలిపారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. మాస్కో యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనం వల్ల తమ దేశంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు తమకు చెందుతాయని అంగీకరించడం వంటివి నెరవేరిస్తే యుద్ధం ముగింపుపై ఆలోచిస్తామని పుతిన్ పలుమార్లు పేర్కొన్నారు.



## ఒమన్‌లో ఇక ఆదాయంపై ట్యాక్స్.. గల్ఫ్ దేశాల్లో తొలిసారిగా



ఇంటర్నెట్ డెస్క్: గల్ఫ్ దేశాల్లో ఒకటైన ఒమన్ ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల గురించి అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ఆదాయంపై పన్ను వేయాలనుకుంటోంది. 2028 నుంచి అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది. ఏడాదికి 42 వేల రియాల్స్ (1.09 లక్ష డాలర్లు) కంటే ఎక్కువ సంపాదించేవారికి 5 శాతం చొప్పున పన్ను వేయాలని ఒమన్ భావిస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలవనుంది. గల్ఫ్ దేశాలకు ముడిచమురే ప్రధాన ఆదాయ వనరు. గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్‌లోని ఆరు దేశాలూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నాయి. ఈ ఏడాది మాత్రం సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘకాలంలో ఆదాయపు పన్ను వంటి సంస్కరణలు వంటివి తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో చమురుపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలనుకుంటున్నట్లు ఒమన్ ఆర్థిక మంత్రి బిన్ మహ్మద్ అల్ సఖ్రి తాజాగా పేర్కొన్నారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శం కావొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయా దేశాలు కూడా క్రమంగా ఆదాయపు పన్ను వైపు మళ్లే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్న వర్గాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడం గమనార్హం.

## కులం పేరుతో దూషిస్తూ.. ఇండిగో సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ ట్రైనీ పైలట్ ఒకరు.. సంచలన ఆరోపణలకు దిగారు. తనను కులం పేరుతో అతిదారుణంగా దూషించారంటూ సహచరులపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుగ్రామ్‌లోని ఎయిర్‌లైన్స్ హెడ్‌క్వార్టర్స్ ఈ ఘటన జరగ్గా.. పోలీసులు ఈ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. బెంగళూరుకు చెందిన శరణ్ కుమార్(35) అనే ఇండిగో ట్రైనీ పైలట్.. ఎమ్మార్ క్యాపిటల్ టవర్ 2లో జరిగిన మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ టైంలో మరో ముగ్గురు ఉద్యోగులు అతన్ని ఉద్దేశించి దారుణమైన వ్యాఖ్యలు చేశారు. శరణ్ తండ్రి అశోక్ కుమార్ చేసిన ఫిర్యాదులో.. “కాక్ పిట్‌లో కూర్చుని విమానం నడిపేందుకు నీకు(శరణ్‌ను ఉద్దేశించి..) అర్హత లేదు. ఇండిగోలో గుమాస్తాగా కాదు కదా.. కనీసం మా బూట్లు నాకడానికి కూడా నువ్వు పనికి రావు. పోయి.. మీ తాతముత్తాతల్లాగా చెప్పులు కుట్టుకుని పని చేసుకుంటూ బతుకు” అంటూ తనపై వ్యాఖ్యలు చేశారని తపస్ డే, మనిష్ సహానీ, రాహుల్ పాటిల్‌పై శరణ్ ఫిర్యాదు చేశారు. అంతేకాదు.. తన కుమారుడి విషయంలో ఎయిర్‌లైన్స్ వాళ్లు దారుణంగా వ్యవహరించారని.. ఈ విషయాన్ని ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎథిక్స్ కమిటీ, ఆఖరికి ఆ సంస్థ సీఈవో దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని అశోక్ మీడియా ముందు వాపోయారు. అంతేకాదు.. తన కొడుకు విధినిర్వహణలో సక్రమంగా ఉన్నప్పటికీ సెలవులు ఇవ్వకుండా, పైగా జీతాల్లో కోతలు పెట్టారని ఆరోపించారాయన. ఘటనపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రధాన పార్టీల కసరత్తు...!

-మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో? ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోరుకు సిద్ధమయ్యే పనిలో పడుతున్నాయి. ముఖ్యంగా ఈ సిట్టింగ్ సీటును కాపాడుకోవటం బీఆర్ఎస్ పార్టీకి అతిపెద్ద సవాల్ గా మారనుంది. ఇందుకోసం ఆ పార్టీ అధినాయకత్వం? అప్పుడే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు టికెట్ ఇవ్వటమా..? లేక మరో నాయకుడిని తెరపైకి తీసుకురావటమా అనే విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. అన్ని కోణాల్లో పరిశీలించి? అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు అప్పుడే ఉపఎన్నికపై రియాక్ట్ అవుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన? అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇదే విషయంపై తాజాగా మాట్లాడిన ఆయన? రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టం చేశారు. ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే?. తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. వీరిద్దరే కాకుండా మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేసే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీకి కూడా ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో? జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకెల దీపక్రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వీరేకాకుండా కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇక బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కూడా పోటీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు ఎంఐఎం పోటీపై ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. దీంతో సొంతంగా అభ్యర్థిని నిలుపుతుందా?? లేక అధికార కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమంటుందా అనే చర్చ కూడా వినిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఇక్కడ పోటీ చేయలేదు. మరీ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుం దనేది కూడా ఆసక్తికరంగా మారింది..! జూబ్లీహిల్స్ని యోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి.

# యానిమల్ కారిడార్ అమలు..



ఖమ్మం : తెలంగాణలోని మణుగూరు-కొత్తగూడెం రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్గా గుర్తించేందుకు అటవీ శాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల రైలు ప్రమాదంలో అడవిదున్న మృతి చెందిన నేపథ్యంలో అధికారులు అప్రమత్త మయ్యారు. 48 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మార్గంలో 52 రకాల జంతువులు సంచరిస్తున్నట్లు గుర్తించారు. కారిడార్ ఏర్పాటుతో వన్యప్రాణులకు రక్షణ కల్పించనున్నారు. రైల్వే ట్రాక్కు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, జంతువుల సంచారాన్ని పర్యవేక్షించనున్నారుతెలంగాణలోని మణుగూరు-కొత్తగూడెం (భద్రాచలం రోడ్) మధ్య ఉన్న రైల్వే మార్గాన్ని వన్యప్రాణి కారిడార్గా గుర్తించే ప్రయత్నాలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ కీలక నిర్ణయం అడవుల గుండా వెళ్లే రైలు మార్గాల వల్ల వన్యప్రాణులకు తలెత్తుతున్న ప్రమాదాలను నివారించడంలో.. జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో గణనీయ మైన ముందడుగు. ఇటీవల మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఒక అడవిదున్న రైలు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందడంతో.. అటవీ శాఖ అధికారులు ఈ విషయంలో మరింత అప్రమత్తమయ్యారు. ఇలాంటి విషాద సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని వారు పట్టుదలగా ఉన్నారు. మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, కిన్నెరసాని డివిజన్ల పరిధిలో లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం గుండా 48 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ వెళ్తుంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లతో పాటు, సింగరేణి నుంచి బొగ్గు రవాణా చేసే గూడ్సు రైళ్లు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రైల్వే లైన్లు అటవీ ఆవాసాలను ఛిన్నాభిన్నం చేసి, వన్యప్రాణుల స్వేచ్ఛా సంచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, వాటికి ప్రత్యక్ష మరణాలకు కారణమవుతాయి. అందువల్ల, అడవుల గుండా వెళ్లే రైల్వే మార్గాలకు వన్యప్రాణి కారిడార్లు అత్యవసరం. ఇవి జంతువులు సురక్షితంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లేందుకు వీలు కల్పిస్తాయి.. తద్వారా వాటి ఆవాసాల విభజనను నిరోధించి, జన్యు వైవిధ్యాన్ని కాపాడతాయి. వన్యప్రాణుల సంచారంపై అవగాహన పెంచుకోవడానికి అటవీ శాఖ అధికారులు రైలు మార్గంలో ఒక సమగ్ర సర్వేను నిర్వహించారు. ఈ నివేదికను వైల్డ్లైఫ్ కన్సర్వేషన్ డిపార్ట్మెంట్కు సమర్పించారు. అక్కడి నుంచి ఇది రైల్వే శాఖ ఉన్నతాధికారులకు వెళ్లనుంది. సర్వే వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి. నెల రోజుల పరిశీలనలోనే సుమారు 52 రకాల జంతువులు, వివిధ పక్షులు ఈ ప్రాంతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, 110 సీసీ కెమెరాలను ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, దాదాపు 200 సార్లు జంతువులు, పక్షులు సంచరించిన దృశ్యాలను నమోదు చేశారు. ఈ దృశ్యాలను వన్యప్రాణుల డిపార్ట్మెంట్కు అందజేశారు. ఈ అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ, వాటి నీటి అవసరాల కోసం ఇటీవల అనేక చర్యలు చేపట్టారు. అడవి జంతువుల అభివృద్ధి కోసం గడ్డి మైదానాలను ఏర్పాటు చేశారు. సుమారు వెయ్యి వరకు చెక్డ్యాంలు, సోలార్ బోర్లు, నీటి తొట్లను అమర్చారు. దీనివల్ల మూగజీవుల సంచారం మరింత పెరిగింది. అయితే అదే సమయంలో రైలు ప్రమాదాల ముప్పు కూడా ఎక్కువైంది. రైల్వే శాఖ ఏదైనా మార్గాన్ని యానిమల్ కారిడార్గా ప్రకటిస్తే.. ఆ మార్గంలో వన్యప్రాణులు రైల్వే ట్రాక్లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా.. రైల్వే ట్రాక్కు ఇరువైపులా ఫెన్సింగ్ (కంచె) ఏర్పాటు చేస్తారు. ఇది జంతువులు పట్టాలపైకి రాకుండా అడ్డుకుంటుంది. అయినప్పటికీ సమస్య తీవ్రత తగ్గకుంటే.. లేదా కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పరిస్థితులు ఉంటే, సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వన్యప్రాణుల సంచారాన్ని పర్యవేక్షి స్తారు. లోకోపైలెట్లకు ముందుగానే సమాచారం అందిస్తారు. అవసరమైతే.. రైళ్ల వేగాన్ని తగ్గించడం, లేదా అండర్పాస్లు, ఓవర్పాస్లు వంటి నిర్మాణాలు చేపట్టడం ద్వారా జంతువులు సురక్షితంగా దాటేందుకు వీలు కల్పిస్తారు. ఇటీవల అడవి దున్న రైల్వే ప్రమాదంలో మృతి చెందడంతో సర్వే నిర్వహించామని ఎఫ్డీఓ(ఈఆూ) మక్సూద్ తెలిపారు. అందుకే ఈ ప్రాంతాన్ని యానిమల్ కారిడార్గా గుర్తించేందుకు రిపోర్ట్ పంపినట్లు పేర్కొన్నారు. ఈ ప్రయత్నం మణుగూరు- కొత్తగూడెం రైల్వే మార్గంలో వన్యప్రాణుల భద్రతను గణనీయంగా పెంచుతుంది. ఇది మానవ-వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడంలో, తెలంగాణలోని అటవీ సంపదను, జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ఒక ఆదర్శప్రాయమైన అడుగు అవుతుంది. ఇలాంటి కారిడార్లు భవిష్యత్తులో దేశంలోని ఇతర అటవీ మార్గాలకు కూడా ఒక నమూనాగా నిలుస్తాయి.

# రైతు భరోసా రాజకీయం

హైదరాబాద్ : తెలంగాణలో రైతు భరోసా (పూర్వం రైతు బంధు) పథకం చుట్టూ రాజకీయ వివాదం రగులుతోంది. ఇటీవలే రైతు భరోసా డబ్బులను రేవంత్ సర్కార్ విడుదల చేసింది. అయితే నాలుగు ఎకరాలలోపు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. కానీ మిగతా రైతులకు ఇస్తారా లేదా అన్నది స్పష్టత లేదు. గతంలో కూడా ఐదెకరాలకే రైతు భరోసా ఇచ్చింది. దీంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రైతు భరోసా కొందరికే ఇవ్వడంపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సీఎం రేవంత్రెడ్డి.. అందరికీ ఇస్తామని ప్రకటించి.. ఇప్పుడు కొందరికే చెల్లించడం ఏంటని ప్రశ్నిస్తోంది. తాజాగా మాజీ మంత్రి హరీశ్రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని, రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం జరిగితే రెండు లక్షల మంది రైతులతో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చనీయాంశంగా మారాయిరైతు భరోసా పథకం తెలంగాణ రైతులకు పంట పెట్టుబడి సాయంగా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పథకం కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తామని రేవంత్ సర్కార్ ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు ఈ సాయం అందకపోవడంపై హరీశ్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిధులు అందకపోతే రైతుల జీవనోపాధి ప్రశ్నార్థకమవుతుందని, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు. హరీశ్రావు చేసిన



"రెండు లక్షల రైతులతో ఓఆర్ఆర్పై కూర్చుంటాం" అనే వ్యాఖ్య రాజకీయంగా గమనార్హం. ఇది ఒకవైపు రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి, మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఉద్దేశించిన వ్యూహంగా కనిపిస్తుంది. ఓఆర్ఆర్ హైదరాబాద్ ఆర్థిక కేంద్రంగా ఉండటంతో, అక్కడ ఆందోళన రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ హెచ్చరిక రైతుల మద్దతును సమీకరించే ప్రయత్నంగా భావించవచ్చు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. రైతు భరోసా నిధులను 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. అయితే, ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులకు నిధులు అందకపోవడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలో, హరీశ్రావు విమర్శలు ప్రభుత్వాన్ని రక్షణాత్మక స్థితిలో నిలిపాయి. ఓఆర్ఆర్ లోపల ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం రైతు భరోసా నిధులకు పరిమితం కాదు. ఈ ప్రాంతంలో భూములు రియల్ ఎస్టేట్, పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడుతుం డటంతో, రైతుల భూములు కోల్పోయే ప్రమాదం ఉంది. రైతు భరోసా నిధులు అందకపోవడం వారి ఆర్థిక స్థిరత్వాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించకపోతే, హరీశ్రావు హెచ్చరించినట్లు భారీ ఆందోళనలు తప్పవు. ఈ వివాదం రైతుల సమస్యలను రాజకీయ కేంద్ర బిందువుగా మార్చింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ యుద్ధం రైతుల మద్దతు కోసం జరుగుతున్న పోటీని సూచిస్తుంది. హరీశ్రావు ఆందోళన హెచ్చరిక రైతులలో ఆగ్రహాన్ని రగిలించే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రభుత్వం తన విధానాలను సమర్థించుకోవలసిన ఒత్తిడి ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపును తీసుకురావచ్చు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులదే

హైదరాబాద్: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలి"అని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని అడిగింది. దీనికి ప్రభుత్వం సమాధానమిస్తూ.. సమయం కావాలని కోరింది. అయితే ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎన్నికల కమిషన్ కూడా కోర్టుకు విన్నవించింది. ప్రభుత్వం తమ ప్రక్రియ పూర్తి చేస్తే తాము ఎన్నికల నిర్వహణకు ముందుకెళతామని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. కాగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి తెలంగాణ సర్పంచ్ల పదవీ కాలం ముగిసింది. దాంతో ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధనను గుర్తు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికలైనా పెట్టండి.. లేదా పాత సర్పంచ్లనే కొనసాగించండి అని పిటిషనర్లు వాదనలు వినిపించారు. పిటిషనర్లలో కొంతమంది పౌరులతో పాటు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు సమాచారం.

## ఎంపీ రఘునందన్రావుని చంపేస్తాం.. మావోయిస్టుల వార్నింగ్

మేడ్చల్: బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. ఇవాళ(సోమవారం) సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్ని రఘునందన్రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్మొంటే కాపాడుకోండి అంటూ రఘునందన్ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సభ

-మొదటిపేజీ తరువాయి

సూచించారు.

**రైతు భరోసా విజయోత్సవ సభ**

కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. ఈసభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. రైతుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు, వారి సంతోషాన్ని పంచుకునేందుకు ఈ సభను "రైతు నేస్తం వేదిక"గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. మరోవైపు, గతంలో కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచారన్నారు. అదే దారిలో ప్రస్తుతం తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ వర్తించిందని మంత్రి తెలిపారు. సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## బీఆర్ఎస్ పథకాలను అటకెక్కించారు..

-మొదటిపేజీ తరువాయి

అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్.. గ్యాస్ బండకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు.

**అన్ని పథకాలు బంద్ అయ్యాయి..**

ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదని.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారని.. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియచేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు.

**పంచాయతీ నిధులు విడుదల చేయాలి..**

కాగా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# తెలుగు కథకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన పాలగుమ్మి

తెలుగు కథా సాహిత్యంలో ప్రముఖ రచయిత పాలగుమ్మి పద్మరాజు. అయన తన జీవిత కాలమంతా రచనలతోనే జీవనం సాగించారు. పాలగుమ్మి పద్మరాజు 1915 జూన్ 24న పశ్చిమ గోదావరి జిల్లా, అత్తిలి మండలంలోని తిరుపతిపురంలో జన్మించారు. విద్యాభ్యాసం స్వస్థలంలోనూ, ఇతర ప్రాంతాల లోనూ పూర్తి చేసుకున్న ఆయన 1939వ సంవత్సరం నుండి 1952 వరకు కాకినాడలోని పీ.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సైన్సు లెక్చరర్‌గా విధులు నిర్వహించారు.తన పంతొమ్మిదో యేట నుంచే రచనలు మొదలు పెట్టారు. మొదట ఛందోబద్ధంగా పద్యాలు రాసి తర్వాత వచనం లోకి వచ్చారు. పాలగుమ్మి పద్మరాజు తన సాహిత్య జీవన యానంలో 60 కథలు, ఎనిమిది నవలలు, 30 కవితలు... ఇంకా లెక్కలేనన్ని నాటికలు మరియు నాటకాలను రచించారు. ఆయన రాసిన 60 కథలలో గాలివాన, పడవ ప్రయాణం, ఎదురు చూసిన ముహూర్తం అనే మూడు సంపుటాలుగా వెలువడ్డాయి. తెలుగు మీద ఎంత పట్టు ఉందో ఇంగ్లిష్ మీద కూడా అంతే అధికారం ఉంది. అందుకే తాను రాసిన కథానికలను తానే ఆంగ్లంలోకి తర్జుమా చేసుకునే వారు. ఆ క్రమంలోనే 1958లో అంతర్జాతీయ కథానికల పోటీలో 'గాలివాన' కథ రాసి పంపితే బహుమతి వచ్చింది. "గాలివాన" తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మికే చెందుతుంది. ఈ కథను ప్రపంచం లోని అనేక బాషలలోకి అనువదించారంటే ఆ నవల సాహితీ ప్రపంచంలో ఎంతగా పేరు తెచ్చుకుందో అర్థం అవుతుంది. అయన మొదటి కథ "సుబ్బి". ఎన్నో కథలు రాసినప్పటికీ వాటిలో ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన కథ "గాలివాన" మాత్రమే. ఈ కథ 1952వ సంవత్సరంలో న్యూయార్క్‌లోని "హెరాల్డ్ ట్రిబ్యూన్"వారు నిర్వహించిన ప్రపంచ కథల పోటీలలో రెండువ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీలకు మొత్తం 23 దేశాల నుంచి 59 కథలు ఎంపిక కాగా, అందులో భారత దేశం నుంచి మూడు కథలు ఎంపికవగా.. అందులో గాలివాన ఒకటి. అలా తెలుగు కథను ప్రపంచ సాహితీ చరిత్రలో సగౌరవంగా నిలబెట్టిన ఘనత పాలగుమ్మి పద్మరాజుకే చెందుతుంది. ఆయన రాసిన నవలలో బతికిన కాలేజీ, నల్లరేగడి, రామరాజ్యానికి రహదారి, రెండో అశోకుడి మూన్నాళ్ల పాలన మొదలైన రచనలు ముఖ్యమైనవి. ఆయన రాసిన కవితలు, పద్యాలు, పాటలు, కథానికలు, నవలలు. రేడియో నాటకాల గురించి అందరికీ తెలిసినా సినిమా రచనల గురించి చాలా మందికి తెలియదు. ఆయన సినిమా ప్రవేశం కృష్ణశాస్త్రి ద్వారా జరిగింది. నాటికే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు సినిమాలకు పాటలు రాస్తున్నారు. బిఎన్‌రెడ్డి



సినిమా తీయాలనుకున్న సంగతి తెలిసి పద్మరాజుకు కబురు చేస్తే మద్రాసు వెళ్లారు. 1954వ సంవత్సరంలో ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, తాను వాహినీ పతాకం కింద నిర్మించిన "బంగారు పాప" అనే చిత్రానికి మాటలు రాయమని పద్మరాజును కోరారు. అప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాల పాటు అనేక సినిమాలకు కథలు, పాటలు పాలగుమ్మి కలంనుంచి జాలు వారాయి. 'బంగారుపాప' సినిమాలో కోటయ్య పాత్ర ఎస్‌వి రంగారావుకు చాలా పేరు వచ్చింది. 'ఇటువంటి పాత్ర మళ్లీ నాకు దొరకలేదు' అని ఎన్నోసార్లు చాలామందితో సంబరంగా అనేవారట. ఆ తరవాత 'రంగుల రాట్నం' చిత్రానికి కథ మాటలు రాశారు. ఆ కథకు నంది అవార్డు వచ్చింది. రంగుల రాట్నం నటుడు చంద్రమోహన్ పాత్రకు ప్రాణం పోసి, ఆయనను చిత్ర సీమలో నిలబెట్టింది. తర్వాత భావ నారాయణ తీసిన 'గోపాలుడు భూపాలుడు' జానపద చిత్రానికి కథ, మాటలు అందించారు. మురారి నిర్మాణంలో వచ్చిన 'సీతామాలక్ష్మి' చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. సినిమా అంటే అవగాహన ఉండి పాటలు, మాటలు, కథ, దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, సంగీతం,.. అన్ని శాఖల లోనూ పని చేశారు. దేవుడిచ్చిన భర్త, బికారి రాముడు... చిత్రాలకు దర్శకత్వం వహించారు. మొత్తం 30కి పైగా సినిమాలకు పని చేశారు.

ఎడిటింగ్, ప్రాసెసింగ్, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ దాకా అన్నీ చూసి నేర్చుకున్నారు. శ్రీరాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ సినిమాకు పాటలు రాయడానికి కృష్ణశాస్త్రి రావడం కొంచెం ఆలస్యం అయితే పద్మరాజు తో ఒక పాట రాయించారు, అదే 'రాకోయీ అనకోని అతిథి'. అంతకు ముందే 'భక్త ప్రహ్లాద' చిత్రానికి 'జననీ వర దాయనీ భవానీ' అనే గీతం కూడా రచించారు. దాసరిగారితో చాలా సినిమాలు చేశారు. దాసరి, పద్మరాజును 'మా గురువు గారు' అనే వారు. దాసరి, పద్మరాజు వద్ద రైటర్‌గా పని చేశారు. దాసరి ఒకేసారి నాలుగైదు సినిమాలు తీయడం వల్ల పద్మరాజు సలహాలను ఎక్కువగా అడిగేవారు. తరువాత భక్త శబరి, బంగారు పంజరం లాంటి అనేక సినిమాలలో పాలగుమ్మి పనిచేసినా... తన సినిమాలు విమర్శకుల ప్రశంసలు పొందినా, వ్యాపారపరంగా నష్టాలను చవి చూశాయి. పాలగుమ్మి దర్శకుడిగా "బికారి రాముడు" అనే సినిమాను తీసినా అది కూడా విజయవంతం కాలేదు. ఆ తరువాత పాలగుమ్మి నవల "నల్లరేగడి"ని "మాఊరి కథ" అనే పేరుతోనూ, "పడవ ప్రయాణం" అనే కథను "స్త్రీ" పేరు తోనూ సినిమాలు తీశారు. సాహితీ వినీలాకాశంలో వెలుగులు విరజిమ్ముతూ, ప్రత్యేక గుర్తింపు పొందిన అచ్చ తెలుగు రచయిత పాలగుమ్మి పద్మరాజు 1983 ఫిబ్రవరి 27న మరణించారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హార్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు. పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడు తుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రిం చడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధిం చాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదే శానికి ఆర్థికంగా గణనీయ మైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# పాత్రికేయ దిగ్గజం జి.వి. కృపానిధి

తెలుగు నేలపై జన్మించి ఆంగ్ల పత్రికా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తెలుగు వారు ఎందరో ఉన్నారు. అలా స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా తమ సత్తా చాటుకున్నారు. ఆంగ్ల భాషపై పట్టు, పాత్రికేయ విలువల పట్ల తమ నిబద్ధత నిరూపించు కున్నారు. అలాంటి వృత్తి నిబద్దత కలిగిన వారిలో చాలా మంది పేర్లు నేటి తరానికీ తెలియవు. లంకా సుందరం, కోటంరాజు పున్నయ్య, మానికొండ చలపతి రావు, కోటంరాజు రామారావు, ఖాసా సుబ్బారావు, వరదరాజులు నాయుడు, జి.ఎస్ భార్గవ, జి.కె. రెడ్డి, కుందూరి ఈశ్వరదత్తు, సి. వై.చింతామణి, కె.వి రామశర్మ, మల్లాది రామారావు, జి.వి కృపానిధి, సి.వి.హెచ్ రావు, ఎ.ఎస్ రామన్, మొదలైన వారెందరో మేధావులు ఉన్నారు.వారిలో పలు ఆంగ్ల పత్రికలలో తన సత్తా చాటిన అనుభవశాలి, పత్రికా సంపాదకులు జి.వి. కృపానిధి ఒకరు. కృపానిధి 1896, జూన్ 24వ తేదీన కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో జన్మించారు. అయన విద్యాభ్యాసం మచిలీపట్నంలో జరిగింది. తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ.ఆనర్స్ చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు. మద్రాసు న్యాయ కళాశాలలో చదివి బి.ఎల్. పట్టా పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు నుండి ఒక ఆంగ్ల దినపత్రిక ప్రారంభించాలని నిర్ణయించుకుని 1928, అక్టోబరు 28 నుండి స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికను ప్రకటించారు. కృపానిధి పత్రికలో మొదట కార్యాలయ నిర్వహణలో బాధ్యత వహించి తరువాత పత్రికా సంపాదక వర్గంలో సహాయ సంపాదకుడిగా చేరారు. ఆ పత్రిక ప్రారంభం నుండి 1935లో నిలిచిపోయే సమయానికి మూడు నెలల ముందు వరకు ఈ పత్రికలో పనిచేశారు. అయన ఇండియన్ న్యూస్ క్రానికల్ అనే పత్రికను స్థాపించిన వారిలో ఒకరు. ఆ పత్రిక 1947-50ల మధ్యకాలంలో వెలువడింది. కృపానిధి ఈ పత్రికకు అసోసియేటెడ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. స్వరాజ్య పత్రిక నుండి వచ్చిన తరువాత ఢిల్లీలో దేవదాస్ గాంధీ సంపాదకత్వంలో వచ్చిన హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో స్పెషల్ కరెస్పాండెంట్‌గా ప్రవేశించి కొంత కాలం పార్లమెంట్ కార్యకలాపాలను నివేదించిన విలేఖరిగా ఆ పదవిలో ఉండి, ఆ తర్వాత పత్రిక సంయుక్త సంపాదకునిగా (జాయింట్ ఎడిటర్)గా పనిచేశారు. స్వాతంత్ర్య సముపార్జన తర్వాత కృపానిధి ఆ పత్రికకు కొంతకాలం అసోసియేట్ ఎడిటర్ హొదాలో కూడ పనిచేశారు. ఆయన సుమారు 15 సంవత్సరాలు హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో వివిధ హొదాలలో పనిచేశారు. హిందుస్తాన్ టైమ్స్ పత్రిక నుండి బయటకు వచ్చి, తర్వాత సౌత్ ఇండియా బుక్ ట్రస్ట్ ఛైర్మన్‌గా మూడు సంవత్సరాలు పనిచేసారు. తన సేవలు పత్రికా రంగానికే పరిమితం కావాలని పునరాలోచించి, తిరిగి పత్రికా రంగంలోనికే వెళ్ళి, బెంగుళూరు నుండి వెలువడే డెక్కన్?హెరాల్డ్ దినపత్రికలో పోతన్ జోసెఫ్ తర్వాత సంపాదకులుగా చేరారు. ఆ పత్రికకు 1958 నుండి 1966 వరకు మధ్య కాలంలో సంపాదకునిగా పనిచేశారు. డెక్కన్ హెరాల్డ్ పత్రికనుండి విరమించిన తరువాత ఆయన బెంగళూరులోనే తన విశ్రాంత జీవితాన్ని గడుపుతూ ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా వివిధ పత్రికలకు రచనలు చేశారు. పాత్రికేయులుగా, సంపాదకులుగా ఆంగ్ల పత్రికలలో విశిష్ట సేవలందించిన తెలుగువారిగా, కీర్తి ప్రతిష్టలను గడించిన కృపానిధి తమ 75వ యేట 1970, మే 5వ తేదీన బెంగుళూరులో మరణించారు. జర్నలిస్టులకు ఆదర్శనీయులుగా, మార్గదర్శకులుగా నిలిచారు.

## వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణం ఉన్న రెండు ఇంకుడు గుంతలను , నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక మరో ఇంకుడు గుంతను శుభ్రం చేసి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చారు. అలాగే మురుగు 27, 49 , 50 డివిజన్ లలో ప్రవహిస్తున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఫ్లెక్సీ బోర్డు ఎదుట నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది " సెల్ఫీ" లు దిగారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తామని నగర పాలక సంస్థ సిబ్బంది మెప్మా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ మెప్మా సి ఓ లో శ్వేత ఊర్మిళ ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదిగి తెలుగు విభాగాధిపతిగా....

డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ కు సన్మానం

విద్యా వేత్తలు రాజకీయాల్లోకి రావాలి

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్



**అగ్నిధారన్యూస్, హనుమకొండ** విద్యా వేత్తలు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే భారతదేశంలో విలువల పాలన నిర్మితమవుతుందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. బహుజన ఉద్యమకారుడు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగాధిపతిగా నియామకం అయిన సందర్భంగా ఆల్ ఇండియా ఒబిసి జాక్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన చింతం ప్రవీణ్ కుమార్ కు సన్మానం చేసి ఆయన మాట్లాడారు. చిన్న వయసు నుండే పేదరికంతో పోరాడి ఉన్నత చదువులు చదివి విద్యతో పాటు సామాజిక ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రవీణ్ కుమార్ రచయితగా, కవిగా ఎదిగి నేటి యువతకు ఆదర్శంగా నిలిచి కాకతీయ యూనివర్సిటీలో అంచెలంచెలుగా ఎదిగి నేడు ఆర్ట్స్ కాలేజ్ తెలుగు విభాగానికి విభాగాధిపతిగా నియమితులైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. తన వృత్తిలో రాణిస్తూనే ప్రజలను చైతన్యం చేసి విలువల రాజకీయ నిర్మాణానికి తన వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు బుసగొండ ఓంకార్, బీసీ జాతీయ నాయకుడు చాపర్తి కుమార్ గాడ్గే, ఆలిండియా ఓబీసీ జాక్ వైస్ ప్రెసిడెంట్ లు వల్లాల జగన్ గౌడ్, రాసమల్ల శ్రీనివాస్ సగర, నారాయణగిరి రాజు, నలుబాల రవికుమార్ సగర, ఆకారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శత్రువులతో కలిసి కూల్ డ్రింక్ తాగుతావా అంటూ.. భార్యను వేధించిన భర్త.

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. కేపీహెచ్‌బీ ఎస్సై లింగం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, సాలె బంజరకు చెందిన మాలోతు శ్రీను, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె 19 ఏళ్ల పూజిత. ఆమెకు ఏప్రిల్ 16న, ఇంటి సమీపంలో నివసించే జాటోతు శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ సర్వీస్ రోడ్డులో ఉన్న ఒక ప్రసిద్ధ జ్యువెలరీ షోరూంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నివాసం ఉంటున్నాడు.పూజిత జీవితంలో వివాదం చోటు చేసుకోవడానికి ఒక చిన్న వీడియో క్లిప్పింగ్ కారణమైంది. పెళ్లైన కొద్ది రోజుల తర్వాత, ఆమె పుట్టింట్లో ఉన్న సమయంలో, బంధువులతో కలిసి కూల్‌డ్రింక్ తాగింది. ఈ దృశ్యాన్ని శ్రీనివాస్ సోదరుడు, అతని అల్లుడు వీడియో తీసి, వాట్సాప్ ద్వారా శ్రీనివాస్‌కు పంపారు. ఈ వీడియోను చూసిన శ్రీనివాస్, తమ కుటుంబానికి పడని(శత్రువులు)వ్యక్తులతో పూజిత కూల్‌డ్రింక్ తాగడమేంటని ఆమెను వేధించడం ప్రారంభించాడు. వివాహం తర్వాత నూతన వధువుకు సరైన స్వేచ్ఛ, గౌరవం దక్కకపోవడాన్ని ఇది స్పష్టం చేస్తుంది. ఈ చిన్నపాటి అంశాన్ని అడ్డం పెట్టుకుని, శ్రీనివాస్ పూజితను నిరంతరం శారీరకంగా, మానసికంగా హింసించినట్లు తెలుస్తోంది.వేధింపులు రోజురోజుకూ తీవ్రమవడంతో.. పూజిత తీవ్ర మనస్థాపానికి, ఒత్తిడికి గురైంది. భర్త, అతని కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న నిరంతర నిందలు, హింసను తట్టుకోలేక ఆమె విలవిల్లాడిపోయింది. శనివారం రాత్రి శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చేసరికి, పూజిత ఇంట్లో ఉరివేసుకొని కనిపించింది. ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన శ్రీనివాస్, ఆమెను కిందికి దించి, వెంటనే తన కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాడు.పూజిత మృతి వార్త తెలిసిన వెంటనే, ఆమె తల్లిదండ్రులు మాలోతు శ్రీను, నాగమణి, ఇతర కుటుంబ సభ్యులు సుమారు 20 మంది హుటాహుటిన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పెంచి పెద్ద చేసిన తమ ఏకైక మనుమరాలు ఇక లేదని తెలిసి పూజిత నానమ్మ గుండెలవిసేలా రోదించడం అక్కడి వాతావరణాన్ని విషాదమయం చేసింది.పూజిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు వెంటనే స్పందించారు. శ్రీనివాస్‌తో పాటు, అతని కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో న్యాయం జరగాలని పూజిత కుటుంబ సభ్యులు, పలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వైవాహిక బంధాల్లో గృహ హింస, వేధింపులను అరికట్టడానికి సామాజిక అవగాహన, కఠిన చట్టాల అమలు ఎంత అవసరమో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వ, సామాజిక, కుటుంబ స్థాయిలలో సమిష్టి కృషి అవసరం.

## అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు .స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఇది నీళ్ల ద్వారా సంక్రమించే వ్యాధి అని అపరిశుభ్ర పరిసరాలు కలుషితమైన నీటి వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు ఎక్కువగా నీరు లవణాలను కోల్పోయిన వాళ్లను డిహైడ్రేషన్ అంటామని దీనివలన ఎలక్ట్రోలైట్స్ డిస్టర్బ్ అవుతాయని తెలిపారు.తిరిగి నీటిని లవణాలను ఓఆర్ఎస్ ద్వారా భర్తీ చేసి నివారించవచ్చని తెలిపారు. 24 గంటల్లో మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే అతి సారావ్యాధిగా అనుమానించవచ్చు అని తెలిపారు.14 రోజులు అంతకన్నా ఎక్కువ రోజులు విరోచనాలు అవుతుంటే డిహైడ్రేషన్ మరియు పోషకాహార లోపము వల్ల అపాయం అని తెలిపారు.ఐదు సంవత్సరాల్లో పిల్లలు అతిసారం సాధారణమని తెలిపారు.సాధారణంగా నీళ్ల విరోచనాలు మూడు నాలుగు రోజులలో తగ్గుతుంది అని తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలని తెలిపారు.

# ముగిసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సంస్కృతిక కార్యక్రమాలు

**అకట్టుకున్న కూచిపూడి విద్యార్థుల నృత్య ప్రదర్శన.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** శనివారం సాయంత్రం శ్రీ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట దేవాలయంలో కొండపైన ఏర్పాటుచేసిన కళా మండపంలోని కల్వకుర్తి పట్టణానికి చెందిన జె.ఎస్ డాన్స్ స్టూడియో విద్యార్థినిలు కూచిపూడి మరియు దాండియా అంశాలపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారులకు ప్రశాంత పత్రాలు అందించి. గురువు శేఖర్ ని స్వామి వారి ప్రత్యేక ప్రసాదంతో షెల్లాతో సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు భారతి సన్మానం సర్టిఫికెట్స్ అందజేశారు చిన్నారులకు గురువు కి. చిన్నారులు చేసిన నృత్యం అద్భుతంగా ఉందని మరోసారి మేము అవకాశం ఇస్తున్నామని త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో మరోసారి మీరు తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు భారతి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ డ్యాన్స్ అవార్డు గ్రత శేఖర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాల్గొన్న ప్రతి చిన్నారితో వారి తల్లిదండ్రులతో అందరితో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలతో ప్రత్యేక దర్శనం కల్పిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన జేఏఎస్ డాన్స్ స్టూడియో శేఖర్ మాస్టర్ కల్వకుర్తి సూపర్డెంట్ డాక్టర్ శివరాం. డాక్టర్ యశోద భాయ్. ఆలయ కమిటీ నిర్వాహకులు డాన్స్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## ఎంపి మల్లు రవి ,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోనీ వివిధ గ్రామాలలో ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఈ సందర్భంగా ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంలోని 23 కోట్ల 76 లక్షల రూపాయలతో వెల్దండ మండలం పెద్దాపూర్, బైరాపూర్ ,చంద్రాయన్ పల్లి గ్రామాలకు వెళ్లే బీటీ రహదారులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని గుండూర్ ల,పంజుగుల, తర్నికల్ గ్రామాల మధ్య వంతెనలు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు కల్వకుర్తి నియోజకవర్గం తో పాటు నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మకొండ రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగమయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి యువసేన అధ్యక్షుడు మెకానిక్ బాబా, జమ్ముల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శన

## తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో ని వెల్జాల్ హైస్కూల్ ను తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను వివిధ తరగతి గదులను, ప్రహారీ గోడ బాత్రూము సౌకర్యం పరిశీలించారు ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయల హాజరు రిజిస్టర్ ని పరిశీలించి టైంకు రాని వారికి సి ఎల్ వేశారు. హైస్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. వేల్జల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శం పాఠశాలలుగా తీర్చిదిద్దడానికి కావలసిన చక్కటి సౌకర్యాలు వెల్జాల్ హైస్కూల్ కు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నివేదికను అందిస్తామన్నారు. ఉపాధ్యాయ బృందం చారకొండ వెంకటేష్ ని శాలువాతో సత్కరించారు అనంతరం వేదాద్రి గుట్టపైన వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ శ్రీనివాస మూర్తి చారకొండ వెంకటేష్ కి జేఏసి చైర్మన్ సదానందం గౌడు కి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి దేవాలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ లు బి. నర్సింలు, ఎంఏ. అజీజ్, జిల్లా పరిషత్ ప్రధానో పాధ్యాయురాలు నసీం సుల్తానా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోబిపాధ్యాయురాలు అనిత, ప్రైమరీ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లావణ్య పి ఈ టి పరమేష్ ఉపాధ్యాయులు,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్ నాయకులు, పి అశోక్ బాబు, టీ ప్రదీప్ రెడ్డి వద్దే రాజు, శ్రీరామ్ రెడ్డి, జె .నరేష్ చిలకం రవి, రవీందర్ గౌడ్, ఇంద్రకంటి రాములు గౌడ్, రవీందర్ గౌడ్ చింతకాయల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని పాఠశాల పట్టించుకోని అధికారులు

-ఐడియల్ పాఠశాలపై కేసులు నమోదు చేయాలి..

-రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రాజేష్..



**అగ్నిధారన్యూస్ జూన్23 పెద్దపల్లి** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేపట్టిన ఐడియల్ పాఠశాలపై శాఖ పరమైన చర్యలతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలోని సురభికాలనిలోని నూతన భవనంలో ఐడియల్ పేరుతో పాఠశాల ఏర్పాటు చేశారని, అయితే ఆ భవనంలో పాఠశాలను కొనసాగించడానికి మాత్రం విద్యాశాఖ అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. విద్యాశాఖలోని కొంతమంది అవినీతికి పాల్పడి పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని, అధికారుల బలహీనతను అడ్డంపెట్టు కొని పాఠశాల యాజమాన్యం యధేచ్చగా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల భవనం సైతం నిబందనలకు విరుద్ధంగా ఉందని ఇదే విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా భవన యజమానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యాశాఖ, మునిసిపల్ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని, పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు భావించాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజేష్ ఆరోపించారు. అధికారులు స్పందించి పాఠశాల, భవన యజమానిపై తగుచర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రీయ హిందూ పరిషత్ ఆద్వర్యంలో భారీ ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేష్ స్పష్టం చేశారు.

# విద్యను వ్యాపారం చేశారు

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి



**అగ్నిధారన్యూస్ హన్మకొండ** జిల్లా కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి, జీవో నెంబర్ 1,10,92,42 లను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి పెంచిన ఫీజులను నోటీసు బోర్డులో పెట్టకుండా నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని... ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జాయింట్ కలెక్టర్ ఏ .వెంకటరెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్ లో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా ప్రభుత్వ జీవోలను ఉలంగించి విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకుని ఈ విద్యా సంవత్సరం పది నుంచి 20 శాపం ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, విశాలమైన తరగతి గదులు లేకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థను చెప్పుకుంటూ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవో నెంబర్ 1,10,92,42... ఉల్లంఘించి యదేచ్చగా విద్యా వ్యాపారాన్ని జిల్లా కేంద్రంలో కొనసాగిస్తున్నారు అన్నారు. దాంతోపాటు పాఠశాలలో షూ ,టై ,బెల్టు, పాఠ్యపుస్తకాలు నోటుబుక్స్, యూనిఫార్మ్ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ మూడు పువ్వుల ఆరు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అంశాలపై శాఖ పరమైన విచారణ చేసి కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థలు తక్షణ మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి, కసరబోయిన రవితేజ లు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

మాజీ సర్పంచుల అభ్యర్థనను స్వీకరించిన హైకోర్టు

పెండిగు బిల్లులకు మరోసారి కోర్టు మెట్లెక్కనున్న మాజీ సర్పంచులు

రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల కాలవ్యవధి ముగిసి ఏడాది ఏడాదిన్నర కావస్తున్న ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలలో పాలన అటకెక్కించిందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. 2024వ సంవత్సరంలో సర్పంచుల సంఘం తరపున మాజీ సర్పంచులు తెలంగాణలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును సంప్రదించగా, ఈరోజు సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో వాద ప్రతి వాదనలు జరిగాయని ఆయన తెలిపారు. ఈరోజు హైకోర్టు పదవ న్యాయస్థానంలో సర్పంచుల తరపున న్యాయవాది గుమ్మల్ల భాస్కర్ రెడ్డి కోర్టుకు తన వాదనలతో ఆర్టికల్ 243ఈ మరియు 243 కె ద్వారా సంక్రమించిన హక్కులను ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం కాలయాపన చేస్తుందని వెంటనే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘానికి సూచించాలని కోరినట్లు తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్ విద్యాసాగర్ రావు మరియు ప్రభుత్వం తరపున మహమ్మద్ ఒమర్ ఫరూక్ వాదనలను వినిపిస్తూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడానికి ఆలస్యం అయిందని తద్వారా ఎన్నికల నిర్వహణకు కొంత సమయం కావాలని కోరినట్లు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి ఎన్నికలు నిర్ణీత సమయంలో నిర్వహించే విధంగా ప్రభుత్వానికి మరియు ఎన్నికల సంఘానికి ఆదేశిస్తామని తుది తీర్పు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అదే క్రమంలో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పెండింగు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే లోపు విడుదల చేయాలని లేని పక్షంలో మరొకసారి హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

# నేడు రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు తలకొండపల్లి మండల కేంద్రంలోనీ వెల్జాల్ మరియు గ ట్టిప్పలపల్లి గ్రామంలోని రైతు వేదికలో సాయంత్రం 5 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ, వ్యవసాయ రంగంలో నూతన మార్గదర్శకత కోసం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రైతుల అనుభవాలు, సమస్యలు, సూచనలు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని కావున రైతులందరూ, కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై రైతుభరోస, రుణమాఫీ, రైతుభీమ గురించి తమ అనుభవాలను, అభిప్రాయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పంచుకోవలసిందిగా కోరుచున్నాము అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల్ లో కేషిలి తండా గ్రామ పంచాయతీ చెందిన ఇస్లావత్ సువర్ణ భర్త గోపాల్ నిరుపేద కుటుంబానికి చెందిన వారి కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆర్థిక పరిస్థితుల వలన అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక టిఆర్ఎస్ నాయక ద్వారా బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సంప్రదించగా వెంటనే స్పందించి స్థానిక నాయకులతో ఇంటి నిర్మాణంలో భాగంగా ఇంటి పైకప్పు నిర్మాణం కోసం సిమెంట్ సికులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,లక్ష్మణ్ భీమ్లా రవీందర్ లకియా శ్రీను పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజ నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి





**మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,ఐపీఎస్**
**యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో**
**భాగంగా.. మందమర్రిలో విద్యార్థులకు దిశానిర్దేశం**

**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం జూన్ 23** మందమర్రి:యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంచిర్యాల జిల్లా డెప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)ఏ.భాస్కర్,ఐపీఎస్ పిలుపునిచ్చారు. యాంటీ-డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా.. తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ... "విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకార మయమవుతుంది. ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు,మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. పోలీసులు మీ శ్రేయోభిలాషులు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ చాలా కఠినమైనది,ఒకసారి ఈ కేసులో చిక్కుకుంటే జీవితాంతం దాని పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది. కాబట్టి,మీరంతా చైతన్యవంతులై,మీ స్నేహితులను కూడా ఈ వ్యసనం వైపు వెళ్లకుండా కాపాడాలి" అని హితవు పలికారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, గంజాయి దుష్ప్రభావాలను కళ్ళకు కట్టినట్లు చూపే దృశ్యరూపక వీడియోలను ప్రదర్శించి,వారిలో బలమైన అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు,సామాజిక చైతన్యం అంతకుముందు,డీసీపీ ఇతర ఉన్నతాధికారులతో.. కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి,మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు,విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని,ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజూ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు. ప్రజల చైతన్యం, సహకారంతోనే గంజాయిని పూర్తిగా నిర్మూలించగలమని, తద్వారా నేరరహిత సమాజాన్ని స్థాపించగలమని ఆయన గట్టిగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో.. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్,మందమర్రి ఎంపీడీవో, కస్తూర్బా స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్,కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్,మందమర్రి ఎస్సై శ్రీ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు





**పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం..**
**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..**
**నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..**
**అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారు..**

సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ..**

పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పార్టీలు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వం, ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా గ్రామస్థులు నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.**

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లయ్య, రామ్మూర్తి, రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, వినోద్ కుమార్ మిట్టపల్లి శ్రీకాంత్, కట్కూరి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి అభివృద్ధి ఆనవాలు చెరుపలేరు

**నిధులు ఉండి టెండర్ పూర్తి అయిన బైపాస్ రోడ్డు పనులు మీ నాయకుల ప్రయోజనాల కోసం ఆపుతారా!అయ్యా ఏం.ఎల్.ఏసమాధానం చెప్పాలి**

**వెంటనే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం చేస్తాం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** గత ప్రభుత్వ హయాములో ప్రారంభించబడ్డ బైపాస్ రోడ్డు పనులు వెంటనేప్రారంభించాలని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో గట్టు యాదవ్ మాట్లాడుతూమాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రములో పెరుగుతున్న జనాభాకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు రాకూడదని ఒక బృహత్తర ప్రణాళికతో రోడ్ల విస్తరణ చేపట్టి దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చా లని అదేవిధంగా రవాణా వ్యవస్థ సులువుగా ఉండి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్నిఒప్పించి కేంద్రప్రభుత్వ ఆధీనములో ఉండే అటవీభూములలో బైపాస్ రోడ్డు వేయుటకు అనుమతులు తీసుకొని బైపాస్ నిర్మాణానికి రాజపేట శివారు నుండి పాన్ గల్ శివారు వరకు అర్ధచంద్రాకారంలో శ్రీకారం చుట్టారు. 03.10.2022 నాడు జి.ఓ ఆర్.టి. నం366ద్వారా 73కోట్ల రూపాయలు మంజూరు చేయించి 9.10.2023రోజు టెండర్ పూర్తి చేశారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ భానుప్రకాష్ పనులు ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం మారిన తర్వాత అట్టి బైపాస్ రోడ్డు ఊసుఎత్తకుండా నిర్లక్ష్యం చేయడం మాజీ టి.డి.పి నాయకుడు,నేటి కాంగ్రెస్ పార్టీ నాయకుడి ప్రయోజనాల కోసం ఎర్త్ వర్క్ అయిన స్థలములో మళ్ళీ మొక్కలు నాటడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే గత ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టక పోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం చేపడతామని గట్టు యాదవ్ హెచ్చరించారు. ఈ సమావేశములో జిల్లా అధికార ప్రతి నిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, నందిమల్ల.రమేష్,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనాలు అందించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఎస్సీ సెల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశపాకుల శేఖర్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనో ప్రకారం భోజనలు అందించాలని నాణ్య మైన భోజనం అందించాలని విద్యార్థులకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తుందనీ పిల్లలకి ఎలాంటి అసౌకర్యం కల్పించొద్దని పోషకాహారం పెట్టాలని ప్రధానోపాధ్యాయునికి వంటవర్కర్లకి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, రుక్మొద్దీన్, దేవయ్య ,ఏడుపుల బీరయ్య వర్కలా పరుశరాములు సాయి చెన్నయ్య బంగారయ్య ఈశ్వరయ్య ,వడ్డే రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**అగ్నిధారన్యూస్ 8** ఇంక్లైన్ కాలనీ బలిదాన్ దివస్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముకఖర్జీ వర్ధంతి, సందర్భంగా సోమవారం రోజున బీజేపీ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఆకుల శేషి కుమార్, ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో మొక్కలు నాటటం జరిగింది. అనంతరం మాట్లాడుతూ. శ్యామ్ ప్రసాద్ ముకఖర్జీ జీవిత విశేషాలు వివరించడం జరిగిందిఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారపల్లి శ్రీను,దాసరి శ్రీను, లింగం నాయక్, ఆకుల కుమార్ గౌడ్ అనిల్ కుమార్, పసుపుల సురేష్, సమయ్య, లు పాలుగోనారు,

## శ్రీరామదూత ట్రస్ట్ ఆధ్వర్యంలో.. విద్యాసామాగ్రి పంపిణీ



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 23** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శ్రీరామదూత సేవాదళ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పంచముఖ ఆలయ అర్చకులు కృష్ణా ఆచార్యులు చేతుల మీదుగా నిరుపేద విద్యార్థికి విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరామదూత సేవాదళ్ ట్రస్ట్ ప్రారంభం కార్యక్రమంలో భాగంగా..ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.నాంపల్లి వేణుగోపాల చారి నేతృ త్వములో ట్రస్టు నా చేతుల మీదుగా నేడు ప్రారంభించడం సంతోషంగా ఉందని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరపాలని కోరుకుంటూ,ట్రస్ట్ ఆధ్వర్యంలో.. నిర్వహించే ప్రతి కార్యక్రమానికి నా వంతు సహాయ సహకారలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి.హఫీజ్ ఊర్ రెహమాన్,పైడిమల్ల నర్సింగ్,జమాల్పురి నర్సోజి,చిప్పకుర్తి శశిధర్,నిజాం,చోటు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఆపాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**




**అగ్ని ధార న్యూస్ , (రామగుండం)** ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని శాంతి నీ నెలకొల్పాలని సోమవారం రోజున సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వెళ్లి మెయిన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతు ఇరాన్ దేశంలో రసాయనిక ఆయుధాలు తయారు చేస్తున్నారని అదేవిధంగా అణ్వాయుధాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు మోపి ఇజ్రాయెల్ ఇరాన్ పై ఎలాంటి హెచ్చరిక లేకుండా బాంబులతో దాడులు చేశారని అన్నారు. అమెరికా దేశం ఇరాన్ లో అణ్వాయుధాలు ఉన్నాయో లేవో తెలుసుకోవడానికి సర్వే చేయిస్తే అలాంటిది ఏం లేదని సర్వే రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. అయినప్పటికీ అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధం చేయడం సిగ్గుచేటని అన్నారు. కానీ మొదట అణ్వాయుధాలు తయారు చేసిన దేశం అమెరికా దేశం అని అంతే కాకుండా హిరోషిమా,నాగసాకి మీద దాడి చేసింది అమెరికా దేశం అని అన్నారు. మరో అడుగు ముందుకేసి ఇరాన్ అధ్యక్షులు యుద్ధం ఆపి చర్చలకు రాకపోతే ఇరాన్ అధ్యక్షులును చంపేస్తాం అని అమెరికా అధ్యక్షులు ట్రంపు నిస్సిగ్గగా మాట్లాడం సిగ్గుచేటని అన్నారు.యుద్ధం మొదలు పెట్టింది ఇజ్రాయెల్ దేశం అయితే ఆ దేశాన్ని మరింత ప్రోచ్చహించెల ఉందని అన్నారు. అంతే కాకుండా ఈమధ్య భారత్ పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంలో కూడా నేనే యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం అందుకు దాన్ని మోడీ వ్యతిరేకించక పోవడం పైగా అమెరికా దేశం నుండి వస్తువుల దిగుమతి పై ఎలాంటి సుంకాలు ఇదించవద్దని అమెరికా దేశ అధ్యక్షులు హెచ్చరించిన మోడీ మౌనంగా ఎందుకు ఉండాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతారా లేక ప్రపంచ శాంతికి అనుకూలంగా ఉంటారా తేల్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ .ముత్యం రావు వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి ఎం.రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు గణేష్,కొమురయ్య జ్యోతి, బిక్షపతి రవీందర్ శైలజ, నాయకులు నర్సయ్య,రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి నాగమణి శివకుమార్ అరవింద్ బిక్షపతి,సమ్మక్క, అనూష,నర్సింగరావు రమ లింగయ్య వెంకటస్వామి భాస్కర్ మల్లేష్,సందీప్, శ్రవణ్ సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 23** మందమర్రి వర్కింగ్ జర్నలిస్టులు.. మందమర్రిలో జర్నలిస్టుల పై.సోషల్ మీడియాలో అనుచిత వాఖ్యలు చేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ పై చర్యలు తీసుకోవాలని మందమర్రి వర్కింగ్ జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.నర్సింగ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మీడియా కవర్ చేయదని అన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన టీజీవో నేతలు.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డా"డి.వైద్యనాథ్ డా"ఎస్.సంతోష్ కుమార్ లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినటువంటి ప్రావీణ్య ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా కలెక్టరేట్ లో ఉన్నటువంటి వివిధ ఆఫీసులలో మౌలిక వసతులను పునరుద్దరించాలని, గెజిటెడ్ అధికారుల కార్యవర్గ సభ్యుల సమావేశం అవటానికి కలెక్టరేట్లో ఒక గదిని కేటాయించాలని జిల్లాలో గెజిటెడ్ అధికారుల భవనం కోసం పసల్వాడి గ్రామంలో స్థలం కేటాయించినందున, భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవాణి, సాయిబాబా, ఐనేష్, సంఘ సభ్యులు లలిత కుమారి, పుష్పలత పాల్గొన్నారు.

## రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ముఖాముఖీ కార్యక్రమం

**జిల్లా వ్యవసాయ శాఖ డాక్టర్ శివప్రసాద్.**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా(24, జూన్) సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ 56 రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు, ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 3,32,955 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 383.47 కోట్ల రూపాయలు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు.కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## వనపర్తి పట్టణ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులురవిప్రసాద్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణ కేంద్రంలోనీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేదా స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు గంధం పరంజ్యోతి జిల్లా సంబంధిత అధికారులను కోరారు. వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల,గ్రామాల నుండి అనేకమంది వాహనదారులు వారి అవసరాల దృష్ట్యా జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారు. ఈ నేపథ్యంలో వనపర్తి లోని రాజీవ్ చౌక్ , అంబేద్కర్ చౌక్ , పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీ చౌక్, వివేకానంద చౌరస్తా, భగీరథ చౌరస్త లలో ట్రాఫిక్ సిగ్నల్స్ స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో కొందరు వాహనదారులు అతివేగంగా అడ్డగోలుగా వాహనాలను నడపడం ద్వారా అనేకమంది ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. అంతేకాకుండా పట్టణం లోని వ్యాపార సముదాయాల ముందు రోడ్లపై బైకులను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తా ఉన్నారు.కాబట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు సహకరించాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి సంబంధిత అధికారులను కోరారు.

## నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

**15 వార్డు కాలనీవాసులు రోడ్డు మీద నిరసన**

**గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో పరిష్కరిస్తాం**

**కౌతాళం :** గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్ల అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు. వారు మాట్లాడుతూ 10 12 రోజుల నుంచి నీళు లేక వచ్చిన కొన్ని నీళ్లకే పరిమితం అవుతుందని ఆ నీళ్లు తాగలేక కడుక్కోలేకపోతున్నామని నీళ్లు ఫిల్టర్ లేక వస్తున్నాయని అందులో పురుగులు , బురద నీళు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ మోడల్ హౌజ్ ల పరిశీలన



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం కార్పొరేషన్ వార్డు అధికారులు సోమవారం అంతర్గాం మద్దిర్యాల గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ మోడల్ హౌజ్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రౌండింగ్ చేయడంలో కీలక భాధ్యతలు నిర్వర్తించే వార్డు అధికారులకు అవగాహన కల్పించడానికి ఈ ఎక్స్ పోజర్ విజిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసే విధానాలను వివరించారు. అనంతరం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి,ఎఇ భవనేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూన్ 23:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సి.హెచ్. లక్ష్మి సర్వే నెంబర్ 80 లో 2 ఎకరాల భూమి 1994 లో ప్రభుత్వం కేటాయించిందని, దీనికి రైతు బంధు, పట్టా పుస్తకం రాలేదని, తనకు రైతు భరోసా ఇప్పించాలని, భూ పట్టా హక్కులను భూ భారతి ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ రామగిరి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన ఎం. సదయ్య సర్వే నెంబర్ 47 గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని సాగులో ఉంటున్న మాకు మోకా సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కమాన్ పూర్ మండలం సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక చుక్కమ్మ తన భర్త చనిపోయాడని , తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కే.రాజయ్య తమ గ్రామంలో ఉన్న తన భూమిలో నూతన బోర్ వెల్ వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా భూగర్భ జలాల అధికారిక రాస్తూ పరిశీలించి వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్ అందచేత

**సహజ మరణం లోనూ ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ భరోసా**

**కుటుంబ పెద్ద అకాల మరణం తో ఆదుకున్న**

**ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ కవరేజ్**



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా ముత్తారం (మంథని) మండలం జిల్లాలపల్లి గ్రామానికి చెందిన చొప్పరి ఓదెలు గత ఏడాది క్రితం ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో చిల్డ్రన్ ప్లాన్ కింద స్మార్ట్ స్కాలర్, ప్లాటిన ప్లస్ అనే పాలసీ లను తీసుకున్నారు. ఇటీవల అనారోగ్యం తో వారు మరణించారు. కుటుంబ పెద్ద మరణం తో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకి గురి కాగా అతను కట్టిన ఒక్క సంవత్సరం లక్ష రూపాయలు ప్రీమియం తో 1050000 (పది లక్షల యాభై వేల రూపాయల) ఇన్సూరెన్స్ కవరేజ్ చెక్ ను వారి సతీమణి చొప్పరి కృష్ణవేణి కి అందించారు. దానితో పాటు ఎస్.బి.ఐ స్మార్ట్ స్కాలర్ ప్లాన్ లో మిగతా నాలుగు ప్రీమియం లను ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు మాఫీ చేసి బాండ్ ను అందించారు. కుటుంబ పెద్ద మరణం తర్వాత ఇన్సూరెన్ తో పాటు పాలసీ మిగతా ప్రీమియం లు మాఫీ అయ్యేలా ఉండడం వారికి కాస్త ఊరట ని ఇచ్చిందనీ, పిల్లల చదువు, కుటుంబ బాధ్యతా చూసుకోవడానికి ఆర్థికంగా బలాన్ని ఇచ్చిన ఎస్.బి.లైఫ్ ఇన్సూరెన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ మురళి మోహన్, యూనిట్ మేనేజర్ బీచుపల్లి రమేష్, ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ లు ఉప్పాల అశోక్, మేకల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ**



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్బంగా సోమవారం రోజున సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోమండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరగింది.మండల అధ్యక్షుడుకందుల శ్రీనివాస్ చెట్లు నాటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ..సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా... భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అనిఅఖండ భారత మేఆదర్శంగా దేశ ప్రజల సంఘటి తమేసిద్ధాంతంగా పని చేసిన కర్మశీలి అనికొనియాడారు. ఎక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా" అని నినదించిన ధైర్యశాలి చాలా మంది యువకులకు స్ఫూర్తి ఇచ్చిన మహనీయుడని తెలిపారు. పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి శామ్ ప్రసాద్ ముఖర్జీ కు నివాళులు అర్పిస్తున్నామని కందుల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి, ప్రబారి కమని రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, మల్కా భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్రెడ్డి నల్లవేల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మానుపటి బాలకృష్ణ, కరెంగుల అజయ్, ఐలవేని సంతోష్, ఈర్లహరీష్,అనిల్ కోడిసాయికుమార్, అభి, కట్టగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన నేత శ్యామ ప్రకాశ్ ముఖర్జీ..

**బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనగామ ఎన్టీపీసీ లలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత. 'ఒక దేశం ఒక జెండా ఒక రాజ్యాంగం' అనే నినాదంతో ఆయన చేపట్టిన పోరాటం భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదా వ్యతిరేకంగా, దేశంలో సమానత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి గర్వకారణం. అని,ఇప్పటి తరానికి ఆయన త్యాగాలు తెలుసుండాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనవాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనదేనన్నారు. మొక్కలు నాటడమే ఆయన బలిదానాన్ని స్మరించుకోవడానికి ఒక సముచిత మార్గం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ అర్చకులు శ్రీనివాస్ శర్మ గుండెబోయిన వెంకటయ్య పోలేరాజు, సి హెచ్ కనకరాజు ,జనగామ సాయిలు తడగొండ నర్సయ్య మచ్చ విశ్వాసు బండారి శ్యామ్, ఇరుగురాల శివకుమార్, ఓంకార్ భరత్ క్యాదశి శంకర్,కుడుముల సంజు సిలివేరు అంజి, తోట కుమార్ స్వామి, గుండెబోయిన పృధ్వి రాజ్, కొమురవెల్లి విశ్వనాథ్, దండి అరుణ్ కుమార్, గుండెబోయిన సంతోష్,పల్లికొండ ప్రశాంత్,కుమ్మరి నరేష్,దామరకొండ గణేష్,కాల సుమన్,ఈదునూరి శ్రీకాంత్,బొగే నారాయణ,సంతోష్,మెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

షూటింగ్ అయిపోగానే..

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

ఎప్పుడూ మానిటర్ దగ్గరే..

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా ఆడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

## బాక్సాఫీస్ వద్ద కుబేర.. వీకెండ్‌లో ఎన్ని కోట్లు వచ్చాయంటే?

ధనుశ్, నాగార్జున కీలక పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం కుబేర. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. తొలిరోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. ఈ మూవీకి ప్రపంచవ్యాప్తందా మూడు రోజుల్లోనే రూ.87 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ వసూళ్లతో ఈ వీకెండ్‌లో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా తొమ్మిదో స్థానంలో నిలిచింది. హాలీవుడ్ హీరో డకోటా జాన్సన్ నటించిన మెటీరియలిస్ట్స్ మూవీని అధిగమించింది. ఇండియా వ్యాప్తంగా చూస్తే మూడు రోజుల్లో కుబేర మూవీ రూ.48.60 కోట్ల నికర వసూళ్లను సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 57 గ్రాస్ కోట్ల వసూళ్లు రాబట్టింది. ఓవర్‌సీస్‌లో రూ.23 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఓవరాల్‌గా రూ.80 కోట్లకు పైగా కలెక్షన్స్‌తో దూసుకెళ్తోంది. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే నాగ చైతన్య చిత్రం తండేల్ రూ.88.25 కోట్ల వసూళ్లను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ప్రధాన పాత్ర పోషించారు. మరోవైపు అదే రోజు విడుదలైన ఆమిర్ ఖాన్ నటించిన సితారే జమీన్ పర్ సినిమా రూ.88 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సినిమాలపరంగా చూస్తే హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్, 28 ఇయర్స్ లేటర్, ఎలియో వంటి చిత్రాలు ఈ జాబితాలో ముందంజలో ఉన్నాయి. బాలేరినా మూవీ సితారే జమీన్ పర్‌కు కాస్తా దగ్గరగా ఉంది.



## కాజల్ ఫ్యామిలీ వెకేషన్.. ఏకంగా బికినీలో దర్శనమిచ్చిందిగా..!



కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ పెళ్లైన తర్వాత సినిమాలు తగ్గించింది. పూర్తిగా తన సమయాన్ని ఫ్యామిలీకి కేటాయిస్తుంది. ఏదో అడపాదడపా మాత్రమే సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు, గౌరవం దక్కించుకుంది కాజల్. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక మొదలుకుని అన్ని విధాలుగా హుందాగా వ్యవహరించడం, ఒక వివాహితగా బాధ్యతాయుతంగా ఉండడం చూడముచ్చటగా అనిపిస్తుంది. తల్లి అయినప్పటి నుండి అయితే కొడుకు ఆలనాపాలనా చూసుకుంటూ సరదాగా గడుపుతుంది. ఎక్కడికి వెళ్లిన కొడుకుని తీసుకొనే వెళుతుంది. తాజాగా కాజల్ అగర్వాల్ మాల్దీవ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది. కుమారుడు, కొడుకుతో పాటు తన చెల్లి నిషా అగర్వాల్‌తో ఫుల్ చిల్ అవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఈ సారి బికినీ వేసి కుర్రాళ్ల మతులు పోగొట్టింది. వైట్ కలర్ బికినీలో సూపర్ హాట్‌గా కనిపిస్తున్న కాజల్‌ని చూసి నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ చెల్లి నిషా అగర్వాల్ కూడా హీరోయిన్ అన్న విషయం తెలిసిందే. ఇద్దరు బికినీలో కనిపిస్తూ తెగ ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. వారి పిక్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. మొత్తానికి కాజల్ అగర్వాల్ తన మదర్ డ్యూటీని నిర్వర్తిస్తూనే ఎప్పటికప్పుడు కొడుకుతో ఉన్న ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా మరింతగా ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. కాజల్ నటించిన కన్నప్ప సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఆ సినిమాలో గెస్ట్ పాత్రలో మాత్రమే కనిపిస్తుంది. ముందు ముందు సెకండ్ ఇన్నింగ్స్‌లో అక్కగా, అమ్మగా కాజల్ నటిస్తే కచ్చితంగా మరిన్ని ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది. మరి కాజల్ అలా నటించేందుకు సిద్ధమేనా , లేకుంటే హీరోయిన్‌గానే మరికొన్నాళ్లు కొనసాగిస్తుందా చూడాలి. 2020లో పెళ్లి చేసుకున్న కాజల్ 2022 ఏప్రిల్ 19న కుమారుడు నీల్ కిచ్లూకి జన్మనిచ్చింది. ఇక అప్పటి నుండి కాజల్ అగర్వాల్ సినిమాలకి కాస్త దూరంగానే ఉంటుంది.

## నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయనకు మాత్రమే: చిరంజీవి

శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం కుబేర. ఈ మూవీకి విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ వస్తోంది. ధనుశ్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా నటించారు. ఈ సినిమా సక్సెస్ కావడంతో మేకర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాగార్జున ఎవరి కాళ్లకు దండ పెట్టడు.. ఒక్క ఆయనకు తప్పా.. అని అన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ..'నాగార్జున ఎవరి కాళ్లకు దండం పెట్టడు.. ఒక్క ఆయన మీ నాన్నగారి( సునీల్ నారంగ్ తండ్రి నారాయణ్‌దాస్ నారంగ్) కాళ్లకు తప్పా. నాకు ఆయన అంతే ఇష్టం. ఆయన గౌరవాన్ని నిలబెడుతూ మీరిద్దరు కూడా వెళ్లడం చాలా గర్వంగా ఉంది. అంతేకాకుండా థర్డ్ జనరేషన్ జాన్వీ కూడా అదే బాటలో వెళ్తోంది. మళ్లీ మాతో సినిమా చేయొచ్చు కదా అని సునీల్ నారంగ్ నాతో అన్నారు. మా నాన్నగారు మీ సినిమాలు చేసి బాగా డబ్బులు సంపాదించాం. కానీ ఆ తర్వాత అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ పెట్టిన తర్వాత మీకు సినిమాలు రాకుండా పోయాయి కదా (నవ్వుతూ). ఇక మీ మూడో తరం నిర్మాత జాన్వీకి ఆల్ ది బెస్ట్. ఇక జాన్వీతో కూడా సినిమా చేస్తే మూడు జనరేషన్స్‌తో చేసినట్లవుతుందని' చిరంజీవి అన్నారు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com